తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం

02 జనవరి 2026

పేజీలు : 8





## భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**భీమేశ్వర ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి పూజలు**

**వేములవాడ(జనంసాక్షి):** వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భీమేశ్వర ఆలయంలో స్వామివారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే దర్శించుకునేందుకు గురువారం వెళ్లగా, ఆలయ అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. ఈ సందరరేగా ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్డీఓ రాధాభాయ్ ని అర్చకులు స్వామి వారి ప్రసాదం అందజేసి ఆశీర్వచనం అందజేశారు.

**ఏర్పాట్ల పరిశీలన**

సమ్మక్క సారలమ్మ జాతర, మహా శివరాత్రి నేపథ్యంలో ఆలయంలో తాగు నీటి సరఫరా, ప్రసాదం కౌంటర్ వద్ద ఏర్పాట్లు, పార్కింగ్ ఏరియా, టాయిలెట్లు, షవర్ స్నానాల ఏర్పాట్లను, కోడె మొక్కుల టికెట్ కౌంటర్, వీఐపీ, వీవీఐపీ, ప్రత్యేక దర్శనం క్యూలైన్లు, నీటి సరఫరాకు ఏర్పాట్లను కాలినడకన తిరుగుతూ ఇంచార్జి కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద నూతన భవనం స్లాబ్ పనులు పూర్తి చేసి, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.భీమేశ్వర, బద్ది పోచమ్మ ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు .పరిశీలనలో ఆర్అండ్ బీ ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీస్ కార్యాలయంలో

## నూతన సంవత్సర వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1 (జనంసాక్షి):** జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బంది అదికారుల సమక్షంలో నూతన సంవత్సరం వేడుకలు నిర్వహింవారు.జిల్లా ప్రజలకు, సిబ్బంది మరియు పోలీస్ కుటుంబాలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరంలో కూడా ఐక్యత, నిబద్ధత మరియు కమిట్మెంట్తో అందరూ విధులు నిర్వహించా లన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, సమగ్రతతో ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించాల న్నారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ నూతన సంవత్సరం 2026 సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ, అధికారులు, పోలీస్ సిబ్బంది సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చం, పూల మొక్కలు అందజేసి జిల్లా ఎస్పీకి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. గత సంవత్సరం లో చాలావరకు రోడ్డు ప్రమాదాలను మరియు 64 మరణాలను తగ్గించగలిగామని. ఆదేవిధముగా ఇతర రాష్ట్రాల గ్యాంగ్ లు అన్నింటినీ పట్టుకొని వారిని జైలుకు పంపడమే కాకుండా వారిపి పిడి ఆక్ట్ కూడా నమోదు చేశామని. వర్ష విపత్తు సమయంలో కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు సమయస్ఫూర్తి, సమన్వయముతో పనిచేసి ఎంతో మంది ప్రాణాలను కాపాడినారని. జిల్లా పోలీసు శాఖలోని ప్రతి ఒక్కరి సేవభావాన్ని దేశ నలుమూలల నుండి ప్రశంసలు అందుకున్నామని.

మిగతా 7లో




## కృష్ణవేణి హై స్కూల్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**రుద్రంగి జనవరి 1 (జనంసాక్షి)**

రుద్రంగి మండల కేంద్రంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల యజమాన్యం కేక్ కట్ చేసి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. అలాగే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ మాట్లాడుతూ... ఈ సంవత్సరం విద్యార్థులందరూ మంచి విద్యను అభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ మాట్లాడుతూ... గతంలో అనుకోకుండా జరిగిన పొరపాట్లను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో విద్యార్థులందరూ మంచి నడవడికలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పడాల సురేష్, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సీపీ గౌష్ ఆలం**

**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 01 (జనంసాక్షి):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొని, పోలీస్ అధికారులు , సిబ్బంది మధ్య కేక్ కట్ చేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సిపి గౌష్ ఆలం మాట్లాడుతూ... 2026 సంవత్సరం పోలీస్ కుటుంబాలందరికీ సుఖ సంతోషాలను, ఆయురారోగ్యాలను అందించాలని ఆకాంక్షించారు. శాంతిభద్రతల పరిరక్షణలో గతేడాది అంకితభావంతో పనిచేసిన అధికారులు , సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత చేరువవుతూ, మెరుగైన సేవలందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్




సోహం సునీల్ అడిషనల్ డిసిపిలు వెంకటరమణ, భీం రావు లతో పాటు ఏసీపీలు, సిఐలు, ఆర్ఎస్ఐలు, కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిబ్బంది అందరూ ఒకరికొకరు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఘనంగా ఉర్సు ఉత్సవాలు

### హాజరైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీం



**గంభీరావుపేట జనవరి 01 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో హజ్రత్ మీరా శాహ ఖాద్రి హలయ్ ఉత్సవాలు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఐదు గంటల నుండి వీధుల గుండా తిరుగుతూ అబ్దుల్ రహీం బ్రదర్స్ గ్రంథంతో ఇంటి నుండి మొదలై వీధుల గుండా ఊరేగింపుతో తిరుగుతూ దర్గాకు చేరుకుంది, అనంతరం దర్గాలో పూజలు నిర్వహించి ప్రసాదం అందజేశారు, అబ్దుల్ రహీం మాట్లాడుతూఋఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ వారి కుటుంబాలు చల్లగా ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అల్లాని ప్రార్థించామని గురువారం సాయంత్రం అన్నదాన , కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీం బ్రదర్స్ మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన సంవత్సరాన్ని సురక్షితంగా స్వాగతించాలి

### గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి

**నూతన సంవత్సరం సందరరేగా పోలీస్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**



**గోదావరిఖని, జనంసాక్షి :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాలు, పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని వన్టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్ ల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో ప్రజల ప్రాణ భద్రత, రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్,రమేష్ నగర్, తిలక్ నగర్, గాంధీ చౌక్, అడ్డగుంటపల్లి, మార్కండేయ కాలనీ తదితర ప్రాంతాలలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి స్పష్టం చేశారు. నూతన సంవత్సరాన్ని సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవడం కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని, అందువల్ల ప్రజలు తమ కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్కు దూరంగా ఉండాలని సూచించారు. పోలీసు శాఖ చేపడుతున్న ఈ చర్యలకు ప్రజలు సహకరించి, నూతన సంవత్సరాన్ని సురక్షితంగా స్వాగతించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**గోదావరిఖని, జనంసాక్షి:** నూతన సంవత్సర సందరరేగా ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రతి డివిజన్ లొ కేకులు కట్ చేస్తూ వ్యాపారస్తులకు, విద్యార్థులకు, యువకులకు, మహిళలకు, మేధావులకు, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రజలకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా స్థానిక 39 వ డివిజన్ శివాజీ నగర్ రీగల్ సుమార్ట్ వద్ద కేక్ కట్ చేసి అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రభుత్వం నుండి అనేక నిధులు తీసుకువస్తూ ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతూ 1000 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని వారికి ఈ ప్రాంత ప్రజల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కృపతో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తారని వారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, , సమ్మెట స్వప్న, రమేష్, తోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఖనిలో ఘనంగా భీమా కోరేగాం విజయోత్సవ శౌర్య దివస్



**గోదావరిఖని, జనంసాక్షి :** భీమా కోరేగాం విజయోత్సవ శౌర్య దివస్ లో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో ఘనంగా నిర్వహించారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ అధ్యక్షతన జరిగిన భీమా కోరేగాం విజయోత్సవ కార్యక్రమంలో, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైన రాజేష్, జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్ లు, పాల్గొని మాట్లాడారు, దళిత అనగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం 500 మంది మహర్ సైనికులు 28 వేల మంది పీష్వాలను ఓడించి విజయం సాధించారని అన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి సంవత్సరం పూలే సమీపంలోని భీమా కోరేగాం స్థూపం వద్దకు వచ్చి ఘన నివాళులర్పించేవారున్నారు అంతటి చరిత్రాత్మకమైన విజయోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు, దళితులు ఆత్మగౌరవం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో, ఏఐటీయూ సి నాయకులు కందుకూరి రాజారత్నం, ఎం ఏ కరీం,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జిల్లా కోకన్వీనర్ బాల అంకుష్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ డి.ఎస్.పి నాయకులు, పెరిక రవి, పుల్లూరి మహేందర్, కనకం గణేష్, బాదేవెంకటేశం,కలువల మహేందర్, పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో గడపాలి

### ఏరియా జీఎం బండి వెంకటయ్య



**యైటింక్లయిన్ కాలనీ జనవరి 01 (జనంసాక్షి):** నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో గడపాలని ఏరియా జీఎం బండి వెంకటయ్య కోరారు. గురువారం జీఎం కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో గడపాలని, డివిజన్కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను కష్టం అనుకోకుండా ఇష్టపడి పనిచేసి సాధించాలన్నారు. లక్ష్యసాధనలో పనిచేస్తున్నప్పుడు వ్యక్తిగత రక్షణ అతి ముఖ్యమైన దన్నారు. మనం గమనించినట్లయితే ఇంట్లో మహిళలు పనులు చేసుకునేటప్పుడు ఎంతో జాగరుకతతో ప్రమాదాలు జరగకుండా పనులు ఎలాగైతే చేసుకుంటారో అదేవిధంగా మనం పని చేస్తున్న ప్పుడు సేఫ్టీని పాటించాలన్నారు. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరి ఎలాగో గని పనిలో హెల్మెట్ బూట్లు రేడియం జాకెట్ సరైన పనిముట్లు వాడలన్నారు. ప్రమాదాన్ని పసిగట్టడం ముందస్తు నివారణ చర్యలు చేపడుతూ ముందుకు సాగాలని, బొగ్గు వెలికితీతలో, ఓబిని తీయడంలో ఆర్జీ–2 ఏరియా సింగరేణిలోనే మెరుగైన స్థానం సాధించడానికి నాతోపాటు అధికారులు,ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు సమిష్టిగా కృషిచేయడం వల్లనే ఇది సాధ్యమైందని కొనియాడారు. ఈ సందరరేగా నిజాయితీగా కష్టపడి పనిచేస్తే దేవుడి ఆశీస్సులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ జీగురు రవీందర్, ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏజీఎం (ప) పి. అరవింద్ రావు, డీజీఎం (ఐఈడి) చంద్రశేఖర్, డీజీఎం (సివిల్) బాలరాజు, డీజీఎం వెంకటరాం రెడ్డి, ఎస్టేట్ అధికారిని జె. సునీత, డిజియం క్వాలిటీ సుభాష్, డిజియం ఫైనాన్స్ వెంకటరాంచంద్ర, ఐటీ మేనేజర్ అశ్విని, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వేణుగోపాల్, వర్ష, శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్‌కు ఘన సన్మానం

**ముత్తారం జనవరి 01(జనంసాక్షి)** ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన దొంతల రాకేష్ స్థానిక గ్రామపంచాయతీలో గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికైన సందరరేగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందరరేగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఆనంతుల సంతోష్,ఉపాధ్యక్షుడు లింగ ఉమా శంకర్ తోపాటు సంఘ సభ్యులు గొరిశెట్టి సత్యనారాయణ,కోటగిరి శ్రీనివాస్,ఐత చంద్రశేఖర్,ఎల్లంకి సత్యనారాయణ,మల్యాల వెంకట రాజ్యం ,కజ్జం రమణయ్య,చెక్కిలం రమణయ్య,ఆనంతుల నాగభూషణం,కట్కూరి రవీందర్, ఎల్లంకి సత్యనారాయణ,సుమన్, రాజు, కట్కూరి వీరేషం తదితరులు పాల్గొన్నారు



## వాకింగ్ టీమ్ సభ్యునిగా సంతోషిస్తున్న సర్పంచ్ అముల పెద్ద శ్రీనివాస్



**రామగుండం, జనంసాక్షి :** అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామ వాకింగ్ టీమ్ సభ్యులు. వాకింగ్ ను ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని. మూడవ ఏట అడుగు పెడుతున్నందుకు తాను తోటి వాకింగ్ సభ్యునిగా సంతోషిస్తున్న అని. పెద్దంపేట గ్రామ సర్పంచ్ అముల పెద్ద శ్రీనివాస్ అన్నారు.రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సభ్యులు గురువారం మైదానంలో కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అములు పెద్ద శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ వాకింగ్ ప్రారంభించి రెండేళ్ళ నిర్విరామంగా. ఎలాంటి ఆటంకాలు లేకుండా నడిపించటం అభినంద నీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తు లోను కొనసాగించి ఆదర్శంగా తీర్చి దిద్దాలని. తన సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు ఈ సందర్భంగా అయన గ్రామ ప్రజలకు. వాకింగ్ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# కోటి ఆశలతో.. కొంగొత్త ఆకాంక్షలతో..

### నూతన సంవత్సరం.. నవ్యతేజోత్సవం
### సంకల్పం ఉంటేనే సక్సెస్
### లక్ష్యాలను చేరుకునేందుకు నాంది పలుకుదాం
### 2025 కు వీడ్కోలు.. 2026కు స్వాగతం

**హుజురాబాద్, జనవరి 1(జనం సాక్షి):**కోటి ఆశలతో కొంగొత్త ఆశయాలతో ప్రజలు నూతన సంవత్స రంలోకి అడుగు పెడుతున్నారు. ఉత్సా హంతో 2026కు స్వాగతం పలికారు. బాణాసంచా కాలుస్తూ, కేకులు కట్ చేస్తూ మిఠాయిలు పంచుకుంటూ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ శుభాకాంక్షలు చెప్పుకు న్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోయువత, ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.కాలగర్భంలో మరో ఏడాది...కాల గర్భంలో మరో ఏడాది కలిసిపో యింది. నూతన సంవత్సరం 2025లోకి కొంగొత్త ఆశలతో అడుగుపెట్టాం. గతం మనకు కొంత మంచిని కొంత చెడును మిగిల్చి ఉండొచ్చు. నూతనం అనేపదం కొత్త ధనంతో పాటు భవిష్యత్ దర్శనానికిమార్గదర్శనం కావాలి. పాత అనే పదం భవిష్యత్ అనే భవనా నికి పునాదిగా మా రాలి, పాత కొత్త కలయికలను నెమరు వేసుకుంటూ జీవితాన్ని ఆశావహద ృక్ప థం తో నిర్మించుకోవటం మనిషి లక్షణం కావాలి. గడిచిన సంవత్సరంలో ఎంతో మందికి ఎన్నో మధురజ్ఞాపకాలు ఉంటా యి, మరి కొందరికి చేదు అనుభవాలు కూడా ఉంటాయి. చేదు అనుభవాలను గురువుగా భావించి మధురజ్ఞాపకాలను పాఠ్యాంశాలుగా అనుకుంటే కొత్త జీవి తం ప్రగతి మార్గంలో పయనిస్తుంది. ప్రక ృతే మనిషికి పెద్ద పాఠశాల, ఈ సత్యాన్ని ప్రతి మనిషి గ్రహించి తన జీవితాన్ని తాను సంస్కరించు కున్నట్లే ప్రక ృతిని కూడా పరిరక్షించుకునే బాధ్య త అందరిపైనా ఉంది. అయితే ఆశకు తగిన క ృషి కూడా ఉండాలి.



ఆ క ృషి సవ్య మార్గంలో నడిస్తే విజయకేతనం ఎగర వేయవచ్చు.ఆశావహంగా ముందుకు సాగాలి : డాక్టర్ శ్రీకర్ మోడెపు, జనరల్ ఫిజిషియన్కొత్త సంవత్సరంలో కొత్త ఆలో చనలు, కొత్త ఆశలతో జీవించాలి. మనలో మనం మార్పు. చెందాలి. మన సంస్క ృతి సంప్ర దాయాలను కాపాడుకోవాలి. సంప్రదాయ బద్ధమైన ఆహారాన్ని తీసుకోవాలి. యువతీ యువకులు ప్రణాళికలబద్ధంగా చక్కని మార్గంలో పయనిస్తూ ఉన్నతికి వెళ్లాలి, నిరాసక్తతను వదిలించుకొని ఆశావహంగా ముందుకు సాగాలి. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి మెలసి ఉండాలి. ఎంచుకున్న రంగంలో ఇష్టపడి పనిచేస్తే గుర్తింపు పొందుతాం

కొత్త అంశాలు నేర్చుకునేందుకు: మామిడి అంజలి, విద్యార్థినిలి నాకు అలవాటులో భాగంగా కొత్త విషయాలు నేర్చుకోవాలని అభిరుచి. అందులో భాగంగా వచ్చే సంవత్సరం తప్పకుండా కొత్త పుస్తకాల తెచ్చుకోవడం, వాటిలో అంశాలు తెలుసుకోవడం, టెక్నాలజీ పరంగా కొత్త విషయాలు నేర్చుకునే విధంగా నా నిర?యాలు ఉంటాయి. నేను తెలుసుకునే అంశాలు నా చదువుపరంగా కూడా ఉపయోగపడేలా జాగ్రత్త పడతాను

## పోతుగల్‌లో నూతన సర్పంచ్‌నీ మాదిగ సంఘం ఘన సన్మానం



**ముస్తాబాద్ జనవరి 01 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో డా. బీఆర్ అంబేద్కర్ మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కోల క ృష?తో పాటు వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ద్వారా మేజర్ పంచాయతీ అయిన పోతుగల్ గ్రామానికి తొలిసారిగా మాదిగ వర్గానికి సర్పంచ్ పదవి దక్కడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇది సామాజిక న్యాయానికి నిదర్శనమని పేర్కొన్నారు.అనంతరం సర్పంచ్ యాదమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలకు, తనకు అండగా నిలిచిన సంఘం సభ్యులకు హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటి పరిష్కారానికి సరిపడా నిధులు లేవని తెలిపారు. అయినప్పటికీ గ్రామ అభివ ృద్ధి కోసం తన తోటి పాలకవర్గంతో కలిసి అన్ని పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధుల సహకారంతో నిధులు మంజూరు చేయించుకొని పనిచేస్తానని హామీ ఇచ్చారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు కూడా తెలియజేశారు.ఉపసర్పంచ్ కోల క ృష? మాట్లాడుతూ. గత రెండేళ్లుగా పాలకవర్గం లేకపోవడంతో గ్రామంలో అనేక సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. నూతనంగా ఎన్నికైన నేపథ్యంలో గ్రామ పరిస్థితులను పూర్తిగా అర్థం చేసుకోవడానికి కొంత సమయం అవసరమని పేర్కొంటూ, సర్పంచ్‌తో పాటు పాలకవర్గం మొత్తం కలిసికట్టుగా గ్రామ అభివ ృద్ధికి క ృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు లచ్చిగారి రమేష్, సంఘ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### శివసేన సేవా సమితి సభ్యుల రక్తదానం

మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన శివసేన -- సేవా సమితి సభ్యులు మానవీయతను చాటుతూ రక్తదానం చేశారు. కరీంనగర్ ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం (సివిల్ హాస్పిటల్)లో చికిత్స పొందుతున్న పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దేవునూరి రాయమల్లమ్మకు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో, శివసేన -- సేవా సమితి మండల అధ్యక్షుడు గన్నెవరపు రవి, సభ్యుడు గుంపుల సతీష్ ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఆపద సమయంలో వెంటనే స్పందించి సహా యం అందించినందుకు బాధిత కుటుంబ సభ్యులు శివ సేన -- సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జియం



**రామగిరి జనసం సాక్షి: 01**గురువారం నూతన సంవత్సరం సందర్భంగా జీఎం కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్య క్రమంలో రామ గుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు కేక్ ను కట్ చేసి జీఎం కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని అన్నారు.కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి బి.టి.మురళి క ృష?, ఏరియా ఇంజనీర్లు సుధాకర్ రెడ్డి, యాదయ్య, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, విభాగాధిపతులు రాజా రెడ్డి, బి.వి.సత్య నారాయణ, రాజేంద్ర కుమార్, శంకర్, సుదర్శనం, సురేఖ, రాజేశ్వరి, శ్యామల, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇరు పార్టీ నాయకులు సంయనమం పాటించాలి
### కాలేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ మోహన్ శర్మ



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజక వర్గంలోని టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కి చెందిన నాయకులు తిట్ల దండకాలు మానుకోవాలని కాలేశ్వరం దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ అవధాని మోహన్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. మంథని నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ సాక్షిగా చౌరస్తాలో ప్రెస్ మీట్ లు పెట్టి మరి తిట్ల దండకం చేసుకోవడమేకాక, వారి కుటుంబ సభ్యులను సంస్కార హీనంగా బజార్లో తిట్టు కోవడం చూసి, నియోజకవర్గ లోని ప్రజలు నవ్వుకుంటున్నాలోని అన్నారు. అగ్ర నాయకులకు క్రింది స్థాయి నాయకుల వలన చెడ్డ పేరు కలుగుతున్న దన్నారు. ఇరువర్గాలు పేపర్లు, న్యూస్ చానల్ల ద్వారా తిట్టడం, మంథని చౌరస్తాలో ప్రెస్ మీట్లు పెట్టి తిట్టుకోవడం, కులాల పేరుతో తిట్టే అవమానించడం, పోలీసు కేసులు పెట్టుకోవడం మాని.. మంథని అభివ ృద్ధిపై ఇరు వర్గాల నాయకులు, కార్యకర్తలు తమ తమ నాయకులకు సూచనలు ఇస్తూ ముందుకు పోవాలని కోరారు.

## పేద కుటుంబాలకు బియ్యం, ఆర్థిక సాయం అందజేత



**మంథని, (జనంసాక్షి)** : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ కు చెందిన దాసరి శంకరయ్య అలాగే గుండారం గ్రామానికి చెందిన వడ్లకొండ పెద్ద మల్లయ్య గౌడ్ లు అనారోగ్యం కారణంగా ఇటీవలమరణించగా వారిని సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం తో పాటు 2,000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనికి చెందిన గడ్డం అక్కెమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా గురువారం వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రటరీ చిప్పకుర్తి అరవింద్,సభ్యులు దండె తిరుపతి, చెన్నోజు చంద్రశేఖర్, కుక్క వర ప్రసాద్, దాసరి రమేష్, తోడేటి మహేందర్ తో పాటు కల్లేపల్లి నర్సింగం, ఇరుగురాల చందర్, మధునయ్య, పిడుగు సహాదేవ్, శ్రీధర్, పిడుగు పోశాలు తదితరులు పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో అయ్యప్ప స్వాముల శోభాయాత్ర



**గంభీరావుపేట జనవరి 01(జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం రోజు ఆంజనేయ టెంపుల్ నుండి అయ్యప్ప స్వాములు స్వామియే శరణమయ్యప్ప అంటూ ఊరు వీధుల గుండా తిరుగుతూ డబ్బు చప్పులతో డీజే సౌండ్ తో శోభాయాత్ర నిర్వహించారు, స్వాములు మాట్లాడుతూబిఅ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంట బాగుండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కన్య స్వాములు పాల్గొన్నారు.

## బాలికల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ గా ఉష



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎఫ్ ఏ సీ గా ప్రిన్సిపాల్ ఉష గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పనిచేసిన సయ్యద్ సలీం బుధవారం పదవి విరమణ పొందడంతో బాలుర కళాశాల ప్రిన్సిపాల్ కు ఇన్చార్జి బాధితులు అప్పగించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉషా మాట్లాడుతూ అధ్యాపకులు, సిబ్బంది సహకారంతో కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా క ృషి చేస్తామన్నారు. అనంతరం అధ్యాపకులు, సిబ్బంది ప్రిన్సిపల్ ఉషను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1 (జనం సాక్షి)**కామారెడ్డి,జనవరి 01 ఎస్సీ,ఎస్టీ, బీస ీ,మైనారిటీ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీని బీబీపేట మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ మాజీ ఎంపీటీసీ చంద్రా గౌడ్ లు కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా నాయకులు అబ్రబోయిన స్వామి కలిశారు ఈ సందరరేగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆనందం, ఆరోగ్యం, అభివ ృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని, శాంతి సౌభాగ్యాలు నెలకొని, ప్రతి ఇంట్లో వెలుగులు వెల్లివిరియాలని ప్రార్థించారు. కొత్త ఏడాది ఆశలు, లక్ష్యాలు నెరవేరేలా ముందుకు సాగాలని పిలుపునిస్తూ, ప్రజల శ్రేయస్సే తమ రాజకీయ లక్ష్యమని నియోజకవర్గ అభివ ృద్ధే తన ఆయన స్పష్టం చేశారు.

## ఆర్ జి 1 ఏరియా జీఎం డి.లలిత్ కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి:**నూతన సంవత్సరం 2026 ను పురస్కరించుకొని ఈ రోజు ఆర్జి.1 ఏరియాలో ఉన్న అన్ని గనులకు, డిపార్ట్మెంట్స్ లలో ఉద్యోగులకు సర్వీసులు లింక్ ప్రమోషన్ ఆర్డర్స్ లతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినారు.ఆర్.జి 1 ఏరియాలో సందర్శించిన గనులు జీడీకే సీఎం, జీడీకి.2,2%ూ%, జీడీకే.1,3, జీడికే. సిఎస్పి, ఏరియా వర్క్ షాప్, ఏరియా హాస్పిటల్ తో పాటు జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆర్ జి 1 ఏరియా అధికారులకు ,యూనియన్ ప్రతినిధులకు మరియు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం అందరూ సుఖ సంతోషాలతో , ఆయురారోగ్యలతో ఉండాలని , కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని , రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని జీఎం తెలిపారు. అన్ని గనులకు మూల బిందువు మన జీఎం ఆఫీస్ వివిధ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న ఉద్యోగులు సకాలంలో ఉత్సహంగా పనులు పూర్తిచేసి కార్మికులకు సహకరించాలి . ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రతలు సూచనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ మద్దె ఎల్లయ్య ,ఎస్ ఓటు జియం కే.చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ కే.రామ్మోహన్,పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, వేణు, శ్రావణ్ కుమార్, ఫిరోజ్ ఖాన్, హనుమంతరావు మరియు అన్ని గనులలో అక్కడి అధికారులు సెక్రెటరీలో ఉద్యోగులు ఇతర అధికారులు పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏ.జి.యం పి.నాగేశ్వరావు, ఏ.జి.యం. ఐ.ఇ.డి. ఎ.ఆంజనేయులు, జీ.ఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరి ఇ.రాజు, సీఎంఓఏఐ ట్రెజరర్ ఎ.క్రాంతికుమార్ , జనరల్ మేనేజర్ కార్యాలయంలో అన్ని శాఖధిపతులు, అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా లోక బాపు రెడ్డి జన్మదిన వేడుకలు



**జనవరి 1,కథలాపూర్ (జనం సాక్షి)** జగిత్యాల జిల్లాకథలాపూర్ మండల కేంద్రంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి పుట్టిన రోజు సందరరేగా కథలాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రక్షాన ప్రజాప్రతినిధులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి లోక బాపు రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,కథలాపూర్ మండల మాజీ జెడ్పిటిసి,మార్కెట్ కమిటీ చైర్మన్స్,డైరెక్టర్లు, ఎంపీటీసీలు,పిఎసిఎస్ చైర్మన్ లు వైస్ చైర్మన్లు గ్రామ నూతన సర్పంచిలు, మండల స్థాయి వివిధ హెూదాలో గల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ తాపీ కార్మిక సంఘం అధ్యక్షుడిగా గాదేపాక రవీందర్ ఎన్నిక

### 4వసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవం కావడం పట్ల పలువురి హర్షం

### 43మంది కార్మికులతో ఆదర్శంగా ముందుకు



**చిగురుమామిడి జనవరి 1(జనంసాక్షి):**తాపీ కార్మికుల సంక్షేమానికి,కార్మిక సంఘం అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తానని ఆ సంఘం అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన గాదెపాక రవీందర్ తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామ ఆదర్శ తాపీ కార్మిక సంఘం అధ్యక్షుడిగా గాదెపాక రవీందర్ ను గురువారం మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం సభ్యులు తెలిపారు.గ్రామంలోని తాపీ కార్మిక సంఘం స్వంత భవనంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కరా?ల మొగిలి,కార్యదర్శిగా మోర వీరయ్య,సల హాదారుడుగా చంచల భీమయ్య,కోశాధికారిగా కరా?ల రమేష్, కార్యవర్గ సభ్యులుగా మిట్ట రాజు,ఓరుగంటి రాజు,కండే మల్లయ్య, తీగల చంద్రయ్య గడ్డం వెంకటయ్య కరా?ల నారాయణలను ఎన్నుకున్నట్లు చెప్పారు.ఆదర్శ తాపీ కార్మిక సంఘంలో దాదాపు 50మంది కార్మికులు సభ్యులుగా ఉన్నారని,సభ్యులంతా కలిసి ఐకమత్యంతో సంఘం అభివ ృద్ధికి క ృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.రెండు గుంటల స్థలంలో తాఫీ కార్మిక సంఘం భవనాన్ని మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ మంజూరు చేసిన 5లక్షల రూపాయలతో నిర్మించామని,మరిన్ని నిధులను ప్రభుత్వ మంజూరు చేస్తే పూర్తిస్థాయిలో భవనం పూర్తవుతుందని వారు తెలిపారు.గతంలో గంద్రతి సంజీవ్ చేసిన క ృషి ఫలితంగా రెండు గుంటల స్థలం వచ్చిందని కార్మిక సంఘం సభ్యులు గుర్తు చేశారు. తనపై నమ్మకంతో తనను నాలుగోసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్న కార్మికులందరికీ రవీందర్ ధన్యవాదాలు తెలిపారు. సంఘ సభ్యులందరికీ అందుబాటులో ఉంటూ తన సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.

## యాదవ సంఘం అధ్యక్షులుగా చెవుల మల్లేశం



**ముస్తాబాద్ జనవరి 01 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని యాదవ సంఘం అధ్యక్షుడిగా పదోసరిగా యాదవ సంఘం సభ్యులు చెవుల మల్లేశం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యాదవ సంఘాన్ని రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చారు. కమ్యూనిటీ భవనం, మినీ ఫంక్షన్ హాల్, ఎవరికి ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి తనకు తోచిన సాయం అందిస్తూ యాదవ సంఘాన్ని ముందుకు నడిపిస్తున్నటువంటి మల్లేష్ యాదవ్ ను, వివిధ పార్టీల నాయకులు సన్మానించారు, మాజీ సెస్ డైరెక్టర్ విజయ రామారావు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ దేవయ్య, రాసమడుగు సంతోష్ రావు, గూడూరు భరత్, శీలం స్వామి, తిరుపతి గౌడ్, ఆవదూతల శేఖర్, సన్మానించారు

## భూషణరావుపేట జీసస్ గుడ్ న్యూస్ చర్చిలో క్రైస్తావ సోదరులు ప్రార్ధనలు



**జనవరి 1,కథలాపూర్ (జనం సాక్షి)**నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకొని కథలాపూర్ మండలము భూషణరావుపేట గ్రామంలో గల జీసస్ గుడ్ న్యూస్ చర్చిలో క్రైస్తవ సోదరులు ప్రార్థనలు నిర్వహించారు, ఇట్టి నూతన సంవత్సర వేడుకలో పాస్టర్ గసికంటి సామ్యూల్ ప్రసంగిస్తూ సంవత్సరాలు గతిస్తూనే ఉన్నాయి మానవులు చెడు మార్గాన్ని విడచి సన్మార్గంలో నడవడం ద్వారా మాత్రమే నూతనత్వం అన్నది మన జీవితంలో ఏర్పడుతుంది, అనంత స ృష్టిని స ృష్టించిన దేవుడు సర్వ స ృష్టిలోని సూర్యచంద్రులను, భూమిని వాటివాటి కక్షలో ఉండుటకు ఆజ్ఞాపించాడు ఆ ఆజ్ఞ ద్వారానే సమయం అనే దానిని మనం లెక్కిస్తున్నాము, సంవత్సరం గతించడం మరొక సంవత్సరం రావడం అన్నది క్యాలెండర్ పై మాత్రమే ఉంటుంది దానివల్ల మానవ జీవితంలో ఎలాంటి మార్పు ఉండదు కానీ ఎప్పుడైతే నరుడు తన స ృష్టి ధర్మాన్ని తాను దేవునికి లోబడి ప్రేమ శాంతి మార్గాలలో నడుస్తాడో అప్పుడు మాత్రమే నూతన సంవత్సరం ఆ మనిషి జీవితంలో వచ్చినట్టు అని చెబుతూ 2026వ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ, శాంతి,సంతోషం ఆయురారో గ్యాలతో జీవించాలని, ఆ దేవుడు సకాలంలో వర్షాలను ఇచ్చి పాడి పంటలను సమ ృద్ధిగా పొందేలా ఆశీర్వదించాలని ప్రవచించారు, అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, కథలాపూర్ మండల్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావానంది శేఖర్, దూలూరు గ్రామ సర్పంచ్ ఎండి అజీమ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, రాజారామ్ తండ సర్పంచ్ తిరుపతి నాయకు ను జీసస్ గుడ్ న్యూస్ చర్చి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి అలాగే దేవుడు తమకు పరిపాలన విషయంలో ఎల్లవేళలా తోడుగా ఉంటూ ప్రజలకు కావలసిన మంచి పరిపాలన అందించుటకు సహాయపడాలని ఆ దేవుని ప్రార్థించారు, మరియు నూతన సంవత్సర క్యాలెండర్ ను బహుకరించారు, అనంతరం వారు మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఇట్టి కార్యక్రమంలో పాలు పొందడం ఆనందకరంగా ఉన్నదని ఆ దేవుని ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ శాంతి సమాధానాలతో ఉండాలని తమను ఆహ్వానించిన జీసస్ గుడ్ న్యూస్ చర్చ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, వారితోపాటు ఈ కార్యక్రమంలో అరుణ్, సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతక్రియలో పాల్గొన్న రాష్ట్ర టూరిజం మాజీ చైర్మన్



**వీణవంక జనవరి 1(జనం సాక్షి)** వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు మేక సమ్మయ్య బుధవారం గుండెపోటుతో మ ృతి చెందడు,సమాచారం అందుకున్న గురువారం రోజున జరిగిన అంతక్రియల్లో రాష్ట్ర మాజీ టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్,యాదవ్ మాజీ ఎంపీపీ మూసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి ,సర్పంచులు జడల శ్రీకాంత్,దాట్ల వీరస్వామి,రాష్ట్ర బిఆర్ఎస్వి నాయకుడు ఆవాల హరిబాబు,తోపాటు అన్ని పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆకలి తీర్చే అన్నపూర్ణ అమ్మ ఫౌండేషన్ కూర్ర సావిత్రి



**ముస్తాబాద జనవరి 01 (జనం సాక్షి)**నిరాశ్రయులైన వ ృద్ధులు, వికలాంగుల ఆకలి తీర్చడమే ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అన్నపూర? అమ్మ ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. ఈ సందరరేగా ఫౌండేషన్ అధ్యక్షురాలు కుర్ర సావిత్రి మాట్లాడుతూ. గ్రామానికి చెందిన తన సన్నిహితులైన 11 మంది మహిళలు కలిసి కమిటీగా ఏర్పడి, గ్రామంలోని నిరుపేద వ ృద్ధులు, వికలాంగులకు ప్రతిరోజూ రెండు పూటల భోజనం అందించనున్నట్లు తెలిపారు. ఆకలితో ఎవ్వరూ బాధపడకూడదనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. గ్రామం లేదా మండలంలో ఎవరికైనా పుట్టినరోజు, పెళ్లిరోజు, పండుగల వంటి శుభ సందరాల్లో భోజనం ఏర్పాటు చేయాలనుకుంటే, అమ్మ ఫౌండేషన్‌కు వస్తు రూపంలో గానీ, ధన రూపంలో గానీ సహకారం అందించి ఈ సేవా కార్యక్రమానికి తోడ్పడాలని ఆమె కోరారు. ఈ ఫౌండేషన్ ఏర్పాటు వెనుక ఉన్న కారణాన్ని వివరిస్తూ. గత సర్పంచ్ ఎన్నికల ప్రచార సమయంలో గ్రామంలో తిరిగిన సందరరేలో కొంతమంది నిరాశ్రయులైన వ ృద్ధులు, వికలాంగులు తమను చూసుకునే వారు లేరని, ఆకలితో జీవనం సాగిస్తున్నామని వేదన వ్యక్తం చేసిన ఘటన తనను కలచివేసిందని తెలిపారు. అదే ఆలోచనతో అమ్మ ఫౌండేషన్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. నూతన సంవత్సర వేళ ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమానికి బియ్యం, కూరగాయలు, వంట సామాగ్రి అందించి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఫౌండేషన్ నిర్వాహకులు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపూర? అమ్మ ఫౌండేషన్ కమిటీ సభ్యులు మద్దినేని స్వరూప, అంబాటి సుజాత, పిల్లలమర్రి విజయ, బోప్ప విజయలక్ష్మి, బోప్ప పద్మాలత, బోప్ప లక్ష్మి, బోప్ప కవిత, బోప్ప స్వాతి, బోప్ప స్వప్న, సడిమెల శోభారాణి, కొమ్ము పద్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్‌జీవోల భవనంలో నూతన సంవత్సర వేడుకలు

**అధికారులకు, ఉద్యోగుల శుభాకాంక్షలు తెలిపిన టి ఎన్జీవో సంఘ నాయకులు**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 01(జనంసాక్షి) :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం రోజు టి.ఎన్.జీవోల భవనంలో ఉద్యోగులందరూ కలిసి కేక్ కట్ చేసి పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, స్వీట్లు తినిపించుకుని ఆత్మీయంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానంతరం ఉద్యోగ సంఘాల నాయకులు మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, అడిషనల్ కలెక్టర్ (ఏసీఎల్‌బి) అశ్విని తానాజీ వాకిడే ని, ఆర్డీఓ మహేష్ , ఏవో గడ్డం సుధాకర్ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ఉద్యోగులందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, మంచి భవిష్యత్తు కలగాలని ఆకాంక్షిస్తూ, అధికారుల ఆశీస్సులు చిరు ఉద్యోగుల పై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అలాగే నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్ష , కార్యదర్శులు కోట రామస్వామి, శంకర్ టీఎన్జీవో నాయకులు కామ సతీష్, గిరిధర్ రావు, పట్టం శ్రీనివాస్, బోనాల రవి, నారాయణ, జీవన్ రెడ్డి, సాయి సహా వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొని పరస్పరం అలైబలై తీసుకుంటూ ఆత్మీయతను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగం లక్ష్మణరావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హరేమేందర్ సింగ్, గంగారపు రమేష్, ఒంటెల రవీందర్ రెడ్డి, నల్ల వెంకటరెడ్డి, విజయ్ రాజేష్, భరద్వాజ్, వాస్తవి గౌడ్, శ్రీమాన్ రెడ్డి, ఇర్రుమల్ల శారద, సబిత, సునీత, హరిప్రియ, శైలజ, స్వర?లత, సుస్మిత, మన్మిట్, రాజేశ్వరరావు, అక్బర్, అస్గర్, శంషొద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తడి చెత్త పొడి చెత్తపై అవగాహన ర్యాలీ

**సుందరగిరిలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల శ్రమదానం**



**చిగురుమామిడి జనవరి01(జనంసాక్షి):**జాతీయ సేవా పథకం ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ వారిచే శీతాకాల శిబిరంలో 6వ రోజు సాహస స్వఛరేద సంస్థ సహకారంతో గురువారం విద్యార్థులంతా కలిసి తడి చెత్తను,పొడి చెత్తను వేరు చేయడం,ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ అనే అంశం పైన గ్రామంలో తిరుగుతూ గ్రామ ప్రజలకు అవగాహన కలిగించారు. ప్లాస్టిక్ సంచులు వద్దు బట్ట సంచులే ముద్దు,పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత,బట్ట సంచులు వాడుదాం నేల తల్లిని కాపాడుదాం అంటూ విద్యార్థులు చేసిన నినాదాలు గ్రామ ప్రజలను ఆకర్షించాయి. గ్రామ సర్పంచ్ జంగా శిరీష వెంకటరమణారెడ్డి గ్రామంలో పారిశుద్ధ్యం,పరిశుభ్రత అనే అంశాలపైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కలిగిస్తున్న అవగాహనను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాబి.ఇందిర నైనా దేవి,సాహస స్వఛరేద సంస్థ ప్రతినిధులు సంపత్,వినీత్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ బాలరాజు, కుమారస్వామి,రాజ రాజ్యలక్ష్మి, గ్రామ ప్రజలు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత జీవన రక్షణ

**బోధన్ ఆర్టీసీ డిపోలో భద్రతా వారోత్సవాలు**

**బోధన్, జనవరి 1 ( జనంసాక్షి ) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం బోధన్ ఆర్టీసీ డిపోలో ఉత్సవాలను బోధన్ డిపో మేనేజర్ విశ్వనాథ్ ప్రారంభించారు. నేటి నుండి ఈనెల 31వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా విషయంలో ఆర్టీసీ ఉద్యోగులు ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. డ్రైవర్ సోదరులు పాటించవలసిన రోడ్డు భద్రతా సూచనలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చెపుతూ పాటించవలసిన గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి బోధన్ డిపో మేనేజర్ విశ్వనాథ్, సూపర్వైజర్ లు మరియు అన్ని వర్గాల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మల్లారెడ్డిపల్లి గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన :సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్



**వీణవంక జనవరి 1 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామ ప్రజలకు నూతన సంవత్సర 2026 సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్,నూతన సంవత్సరంలో గ్రామ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తానని మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కొలిపాక రజితబిశ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రజలు,రైతులు,యువత,అన్ని వర్గాల ప్రజలు నూతన సంవత్సరంలో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం కోసం,గ్రామ అభివ ృద్ధి కోసం పార్టీలకు అతీతంగా అందర్నీ కలుపుకొని ముందుకు సాగుతానన్నారు. గ్రామంలోని అన్ని రంగాలకు చెందిన ప్రతి ఒక్కరు దినదిన అభివ ృద్ధి చెందాలని,అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,ఈ సంవత్సరంలో అందరి అభివ ృద్ధికి కలిసి రావాలని మనసూర్తిగా కోరుకుంటూ మరోసారి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మూడవ వార్డ్ మెంబర్ కర్రె నాని యాదవ్,విద్యాసాగర్, పూదరి రమేష్,నాయకులు గ్రామ మహిళా రైతులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటె సంప్రదించండి

## మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్



**జమ్మికుంట, జనవరి 01 (జనం సాక్షి):** : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీ ఓటర్ జాబితాను గురువారం జమ్మికుంట మునిసిపల్ కార్యాలయంలోని నోటిస్ బోర్డు లో ప్రచురించడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ సందరరేగా అయన మాట్లాడుతూ ఓటర్ ముసాయిదాలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఓటర్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలని అయన తెలిపారు. ఈనెల1వ తారీకు నుండి 4వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టి.పి.వో శ్రీధర్, టి.పి.ఎస్. రాజ్ కుమార్, టి.పి.బి.వో దీపిక, ఎఈ వికాస్, జే.ఎ.వో రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అస్సిస్తేంట్ లు వాణి, భాస్కర్, శ్రీనివాస్ లతో పాటు పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందూరు పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు



**బోధన్, జనవరి 1 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణ శివారులోని ఆచన్ పల్లి ఇందూరు మోడల్ పాఠశాలలో గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు-2026 ను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జనవరి మాసంలో నిర్వహిస్తుండగా అందులో భాగంగా మొదటి రోజున ఇందూరు పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోధన్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, మైనర్ డ్రైవింగ్ చట్టపరంగా నేరమని, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి, సీటు బెల్టు ప్రమాదాలను ఎలా నివారిస్తుందో తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపితే గల ప్రమాదాలను మరియు సెలోన్ మాట్లాడుతూ వాహనం నడిపితే గల చట్టపరమైన చర్యలను వివరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ లయన్ కొడాలి కిషోర్ మాట్లాడుతూ, విద్యార్థులు రోడ్డు భద్రతపై సమాజంలో అవగాహన కల్పించే దూతలుగా మారాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు మరియు సిబ్బంది రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మి నిస్ట్రేటివ్ ఇంచార్జ్ స్వాతి, పాఠశాల ఉపాధ్యాయ బ ృందం, పాఠశాల బస్ డ్రైవర్స్ మరియు క్లీనర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమాజ చైతన్య ప్రతీకలు  కవులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1 (జనం సాక్షి)**సమాజ చైతన్య ప్రతీకలు కవులు  మార్గ దర్శలని  ప్రముఖ గజల్ కవి సూరారం శంకర్ అన్నారు.గురువారం కామారెడ్డి లోని కర్షక బీఈడీ కళాశాలలో తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందరరేగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ సమాజంలోని రుగ్మతలను కవులు తమ యొక్క రచనల ద్వారా నిర్మూలించాలని,సమాజ చైతన్య ప్రతీకలుగా కవులు తమ యొక్క రచనలను అందించాలని,తెరవె ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్నిల ముచ్చట్లు కార్యక్రమం ఎంతోమంది కవులను ప్రోత్సహిస్తున్నదని,తెరవే ను. సమాజం తమ హ ృదయానికి హత్తుకున్నదని నిబద్ధత నిజాయితీ తెరవేకు సొంతమని గఫూర్ శిక్షక్ అన్నారు.భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత చేరువ అవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి  మోహన్ రాజ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ మేకల రామస్వామి,  ఉమాదేవి,రమేష్, చైతన్య, శేషారావు, ఏం బారి లింగం,  బాల రాజయ్య, గోల్కొండ నర్సింలు,పీతాంబర్, రామచంద్రం, నాగభూషణం, చంద్రకాంత్, ,సంధ్య,ఫణి కుమార్, తిరుపతిరావు,  స్వామి,  సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మూలసాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**పెద్దపల్లి,జనవరి 01(జనం సాక్షి) :** పెద్దపల్లి మండలం మూలసాల గ్రామంలో గురువారం నూతన సంవత్సరం అడుగిడుతున్న శుభ సందరరేగా సర్పంచ్ జూపాక శ్వేతువెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందరరేగా సర్పంచ్ శ్వేత మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి ప్రతి కుటుంబ సభ్యుల అందరూ పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అందరికీ మంచి జరగాలని కోరుతూ తనను గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజల అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ గ్రామంలో అందుబాటులో ఉండి  ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేశవేణి అశోక్ యాదవ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు, గ్రామ మహిళా సమైక్య సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ మాజీ తాజా ప్రజాప్రతినిధులు



**పెద్దపల్లి,జనవరి 01(జనం సాక్షి) :** నూతన సంవత్సరం లో అడుగుపెడుతున్న శుభ సందరరేగా గురువారం పెద్దపల్లి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకులు, సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ సింగిల్ విండో చైర్మన్, పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా వారు దాసరి మనోహర్ రెడ్డి కి బొకే ఇచ్చి సన్మానించి, నూతన సంవత్సరంలో ప్రజల సంక్షేమం కోసం తమ సేవలు మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు. నాయకులను సంతోషంగా ఆత్మీయంగా పలకరిస్తూ, వారికి దాసరి మనోహర్ రెడ్డి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన సర్పంచ్ వేల్పుల రమేష్ ను ఘనంగా శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు విజయ్

**పెద్దపల్లి,జనవరి 01(జనం సాక్షి) :**  పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వేల్పుల రమేష్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం ఎల్ సి భాను ప్రసాద్ రావు వీరాభిమాని ఈదునూరి విజయ్ శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి స్టార్ పెరార్మర్ అవార్డు




**పెద్దపల్లి,జనవరి 01(జనం సాక్షి) :** పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచన మేరకు ప్రతినెల వారి పనితీరు ఆధారంగా స్టార్ పెరార్మర్ అవార్డు ఇవ్వడం జరుగుతుందనీ గురువారం సూపరిండెంట్ డాక్టర్ కే శ్రీధర్ పేర్కొన్నారు.జనవరి నెలకు గాను (ఎస్ ఎన్ సి యు)స్టాఫ్ నర్స్  ప్రశాంతి మరియు క్యాసువలిటీ స్టాఫ్ నర్స్  కళ్యాణి లకు ఈ అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు .పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో (ఎస్ ఎన్ సి యు) ప్రారంభం అయినప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 500 నవజాత శిశువులకు చికిత్స అందించడం జరిగిందన్నారు..  ప్రశాంతి స్టాఫ్ నర్స్ ఎస్ ఎన్ సి యు లు లో మెరుగైన సేవలు అందించడంతోపాటు తన తోటి స్టాఫ్ నర్స్ లకు తగిన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈమెకు కరీంనగర్ ఎస్ ఎన్ సి యు లో పని చేసిన అనుభవం ఉంది. అదేవిధంగా  కళ్యాణి, స్టాఫ్ నర్స్ ఎవరు తోడు లేని పేషంట్లకు తన యొక్క సేవలతో వారిని చాలా జాగ్రత్తగా చూసుకుంటుందన్నారు.అందుగ్గాను వీరిద్దరికీ ఈ నెలకు గాను స్టార్ పెరార్మర్ అవార్డు ఇవ్వడం జరిగిందనీ తెలిపారుఅనంతరం ఆసుపత్రిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్,  డా. విజయ్ కుమార్, డాక్టర్ వాసుదేవరెడ్డి, ఆర్ ఎం ఓ, జమున నర్సింగ్ సూపరింటెండెంట్ మరియు మిగతా సిబ్బంది పాల్గొన్నారు.

## నలందలో జాతీయ రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు.



**ఆర్మూర్, జనవరి 1 ( జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలో మామిడిపల్లి నలంద పాఠశాలలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా గురువారం అవగాహన సదస్సును  నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ సాగర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాహుల్ కుమార్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రోహిత్,జిల్లా రోడ్డు సెక్యూరిటీ మేనేజర్ వర్ష నిహంత్ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి. వాటి నియమ నిబంధనల గురించి విద్యార్థులకు వివరించారు.మైనర్ విద్యార్థులు వాహనాలు నడపడం వల్ల ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో, చట్టరీత్యా ఎలాంటి నియమని బంధనలు ఉంటాయో విద్యార్థులకుచెప్పారు.హెల్మెట్ ధరించకుండా చేసే ప్రయాణాలు వాటి ద్వారా జరిగిన నష్టాలను విద్యార్థులకు క్షుణంగా తెలియజేశారు. పాఠశాలకు విచ్చేసిన పాఠశాల యజ మాన్యం వారిని శాలువా పూలమాలతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కారు అదుపుతప్పి బండరాయికి డి కొని ఒకరికి దుర్మరణం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1 (జనం సాక్షి)**గురువారం ఉదయం అందాజా నాలుగు గంటలకు మాచారెడ్డి మండలం రెడ్డి పేట్ గ్రామానికి చెందిన గోపు నరేష్ 28 సంవత్సరాలు అను వ్యక్తి తన యొక్క కారులో బికునూరు మండల కేంద్రం నుంచి కామారెడ్డి కలెక్టరేట్ ముందు నుంచి అశోక్ నగర్ కి వెళ్తుండగా మార్గమధ్యలో కలెక్టరేట్ టర్నింగ్ వద్ద పొగ మంచు కారణంగా రోడ్డు సరిగా కనిపించక, కారు అదుపుతప్పగా ఎదురుగా ఉన్న బండరాయికి ఢీకొట్టగా కారు మల్టీ అయినది, వెంటనే వెనకాలనే కారు లో వస్తున్న అతని బావమరిది సాయి కృష్ణ అనే వ్యక్తి వెంటనే నరేష్ ని మెడికేర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినాడు. ఇట్టి విషయంపై సాయి కృష్ణ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించడం జరిగిందని దేవునిపల్లి పోలీసులు తెలిపారు.



## కమాన్‌పూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం




**మంథని, (జనంసాక్షి) :**  పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని కేజియన్ ఫంక్షన్ హాల్ లో గురువారం కమాన్‌పూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గౌడ ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కమాన్ పూర్ సర్పంచ్‌గా గెలుపొందిన రంగు సత్యనారాయణ గౌడ్ తో పాటు వార్డు సభ్యులైన మేడగోని సత్తమ్మ, కమ్మగోని మౌనిక, పంజా సాయిరాంలను గౌడ సంఘం నాయకులు, గౌడ సంఘం కుటుంబ సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రం గౌడ్, మాజీ సర్పంచ్ మేడగోని కనుకమ్మ, కమాన్‌పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయ్,సీనియర్ అసిస్టెంట్ ఎరుకల వంశీ, జూనియర్ అసిస్టెంట్ మర్కా శ్రీలత (కమాన్‌పూర్ ఎంపీడీవో ఆఫీస్) అటవీ శాఖకు చెందిన పల్లె రమేష్ లను గౌడ సంఘం నాయకులు, కమాన్‌పూర్ గౌడ సంఘం కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని  శాలువాలతో సన్మానం చేసి  అభినందనలు తెలియజేశారు.కమాన్ పూర్ గడ్డ.. గౌడ సంఘం అడ్డా అని, తనపై 11 మంది పోటీ చేసి, గౌడును సర్పంచ్ కుర్చీలో కూర్చోని వద్దని ఎన్ని  చేసినా  కమాన్ పూర్ సర్పంచ్ గా గెలుపొందడం జరిగిందని కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్  అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గౌడ కమ్యూనిటీ హాల్ భవనాన్ని పూర్తి చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అర్హులైన గౌడ పేద కులస్తులకు ఇల్లు మంజూర అయ్యేలా చూస్తానని తెలిపారు.  గౌడ కులస్తులు ఇలాగే ఐక్యమత్యంతో ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని  మంథని మండలం గద్దలపల్లి (ధర్మారం) గ్రామానికి చెందిన  చిట్టారి నంబయ్య కి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. నంబయ్య నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి  1.90 లక్షలు  మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి  సహాయకులు  గురువారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో  అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు  ధన్యవాదాలు తెలియజేశారు.



## మంచరామి గ్రామంలో కాలువ మరమ్మతులు పూర్తి.రైతులకు ఊరట

### సర్పంచ్ లక్ష్మి తిరుపతి ఔదార్యం

**సుల్తానాబాద్,జనవరి 01(జనంసాక్షి) :**
మంచరామి గ్రామంలో గత నాలుగు ఐదు సంవత్సరాలుగా చెరువు తూము కింద రైతుల పొలాలకు నీళ్లు వెళ్లే కాలువ పూర్తిగా కూలిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మీ తిరుపతి సుమారు లక్ష రూపాయల వరకు సొంత ఖర్చులతో కాలువ బెడ్డు, సీసీ పనులను మరమ్మతులు చేయించారు. మరమ్మతులు పూర్తవడంతో గురువారం రైతుల పొలాలకు నీటిని విజయవంతంగా వదిలారు. దీంతో ఎండిపోతున్న పంటలకు మళ్లీ జీవం పోసినట్లయ్యిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తమ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ లక్ష్మి తిరుపతికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధి, రైతుల సంక్షేమమే లక్ష్యంగా సర్పంచ్ గారు చేస్తున్న కృషి అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.

## దురలువాట్లకు దూరంగా! : టోర్నమెంట్స్ నిర్వహణ



**సుల్తానాబాద్,జనవరి 01(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ లోని దర్గా వీధిలో యువకులు బుధవారం రాత్రి నూతన సంవత్సర వేడుకలను వినూత్నంగా జరుపుకున్నారు. డిసెంబర్ 31 రాత్రి యువకులు దురలవాట్లవైపు వెళ్ళకుండా వీధి యువకులంతా ఒకే చోట కలిసికట్టుగా గత 10 సంవత్సరాలుగా షటిల్ ఫ్రెండ్లీ టోర్నమెంట్స్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ యేడు కూడా టోర్నమెంట్స్ నిర్వహించి బహుమతులను అందజేశారు. ఒకే చోట విందు భోజనం చేశారు. నూతన సంవత్సర వేడుకలు ఇలా జరుపుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా ఓదెల దేవస్థానం డైరెక్టర్ సామల యమున అన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్స్ నిర్వాహకులు పుచ్చు, సలీం, గోరే, నవీద్, సాజిద్, సల్మాన్, సీనియర్ పాత్రికేయులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దంపతులు

### ప్రగతి పథంలో ముందుకు సాగుతాం!

**సుల్తానాబాద్,జనవరి 01(జనంసాక్షి) :**
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దంపతులు బుధవారం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని సాధించి ప్రజల ఆశయాల కనుగుణంగా పెద్దపల్లి ని మరింత ప్రగతి పథంలోకి నడిపిస్తానని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సవాల మధ్య గడపాలని, రైతులు పాడిపంటలతో కళకళలాడాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

ఇకపై కూడా జిల్లాలో శాంతి భద్రత పరిరక్షణలో ప్రజలకు మరింత చేరువగా ఉండి, సమన్వయం మరియు సమగ్రతతో విధులు నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, మహిళలు మరియు పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ వంటి కీలక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జిల్లాను శాంతియుతంగా నిలబెట్టేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. విధుల నిర్వహణలో సిబ్బంది ఒక కుటుంబంలా ఐక్యతతో, కృషి మరియు కమిట్‌మెంట్‌తో పనిచేయాలని అందరిని ప్రోత్సహించారు.కిడ్స్ విత్ ఖాకీ అనే కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నందున ఇంకా ఈ కార్యక్రమం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు రోడ్డు భద్రత, పోలీసు విధులు, చట్టాలపై మరింత అవగాహన తీసుకు వస్తామని తద్వారా భద్రతతో కూడిన కామారెడ్డి ని సాదిద్దామని తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. నర్సింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి , ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, జిల్లాలోని సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు మరియు ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ముదిరాజ్ వెల్ఫైర్ సొసైటీకి సౌండ్ బాక్స్ అందజేత

**వేములవాడ, జనవరి 1(జనంసాక్షి):**
వేములవాడ పట్టణ ముదిరాజ్ వెల్ఫైర్ సొసైటీ అసోసియేషన్ కు గురువారం ప్రముఖ న్యాయవాది, ముదిరాజ్ వెల్ఫైర్ సొసైటీ అధ్యక్షులు రేగుల రాజకుమార్ తన తండ్రి రేగుల పోశయ్య జ్ఞాపకార్థం సౌండ్ బాక్స్ ను అందజేశారు.ఈ సందరరేగా మాజీ అధ్యక్షులు పిల్లి రాజు మాట్లాడుతూ పోచయ్య స్మారకార్థం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి ఆనాడు 1984లో ప్రారంభమైన ముదిరాజ్ వెలారే్ అసోసియేషన్ అంచలు అంచలుగా అభివృద్ధి చెందింది ఎనలేని కృషి చేసినటువంటి కీర్తిశేషులు రేగులపోచయ్య ఆత్మ శాంతి చేకూరాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గౌరవ అధ్యక్షులు గొట్టం అంజయ్య, మామిండ్ల దేవయ్య, కనకయ్య, రేగుల రమేష్ బాబు, గొట్టం శంకర్, బొడిగ భూమయ్య, పిల్లి పరిశయ్య, ఏదుల అశోక్, మామిండ్ల అంజయ్య, గొట్టం దేవయ్య, రెడ్డవేని మోహన్, జంగపల్లి రమేష్, తునికి చంద్రయ్య,గొట్టం శ్రీనివాస్, గొట్టం శివ కుమార్, ఏదుల ఎల్లయ్య, రేగుల లక్ష్మీ నారాయణ, దయ్యాల అంజయ్య, మామిండ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 ఏరియాలో వంద శాతం బొగ్గు ఉత్పత్తి



**యైటింక్లయిన్ కాలనీ జనవరి 01 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా 2025-26 వార్షిక ఉత్పత్తి వంద శాతం సాధించిందని ఏరియా జీఎం బండి వెంకటయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ మాసం వరకు 65లక్షల 84వేల టన్నులకుగాను 65లక్షల 70వేల టన్నులు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు.
డిసెంబర్ మాసంలో డివిజన్‌లో 52లక్షల 50వేల క్యూబిక్ మీటర్లకుగాను 62లక్షల 79వేల క్యూబిక్ మీటర్ల ఓబీని తీసి 120శాతం సాధించినట్లు తెలిపారు.

## ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్ పత్రాల అందజేత..

**యైటింక్లయిన్ కాలనీ జనవరి 01 (జనంసాక్షి) :**
సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 ప్రాజెక్టు ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్ పత్రాలను గని మేనేజర్ రావుల పాపయ్య అందజేశారు. గురువారం ప్రాజెక్టు కార్యాలయంలో 18మంది ఈపీ ఆపరేటర్లకు డి, సీ గ్రేడ్ ప్రమోషన్ పత్రాలను అందజేసి మాట్లాడారు. ఉత్పత్తి సాధనలో ఈపీ ఆపరేటర్ల పాత్ర ఎంతో ఘననీయమైందన్నారు. రక్షణ సూత్రాలను పాటిస్తూ యంత్రాల పని గంటలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి అజయ్ కుమార్, సర్వే అధికారి ఫణీంధ్ర, సీనియర్ పీఓ సాయిస్వరూప్, కార్మిక సంఘాల నాయకులు గడ్డం తిరుపతియాదవ్, డి. తిరుపతిరావు, ఈపీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## ఓటర్ ముసాయిదా జాబితాను ప్రచురించిన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్





**సుల్తానాబాద్,జనవరి 01(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు సంబంధించిన ఓటర్ ముసాయిదా జాబితాను రాష్ట్రఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఓటర్ ముసాయిదా జాబితాను ప్రచురించారు. మున్సిపల్ పరిధిలోని మొత్తం ఓటర్లు 16,824 కాగా, పురుషులు 8231, స్త్రీలు 8592, ఇతరులు ఒకటి గా ఉన్నట్లు స్పష్టం చేశారు. మున్సిపల్ లోని 15 వార్డులకు సంబంధించి ఈ నెల 4 వరకు, ఓటర్ కు సంబంధించి ముసాయిదాలో, వివిధ రకాల అభ్యంతరాలను లిఖిత పూర్వకంగా స్వీకరించి త్వరితగతిన, పరిష్కారం చేస్తామన్నారు.,5న అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమావేశం నిర్వహించి,6న జిల్లా కలెక్టర్ తో సమావేశం అనంతరం, 10న ఓటర్ ఫైనల్ జాబితాను ప్రకటిస్తామని కమిషనర్ తిప్పరాజు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలీ మొద్దీన్, ఏ ఈ రాజ్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి తిరుపతమ్మ, తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## వివిధ పాఠశాలలో రోడ్డు భద్రత

# నియమాలపై అవగాహన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1 (జనంసాక్షి)**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జనవరి 1 న జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాల లో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించడం జరిగింది. రహదారి నియమాలు మరియు హెల్మెట్, సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యత, ఉపయోగం గురించి వివరించడం, రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో మోటార్ వాహన తనిఖీ అధికారులు, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, మరియు హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన

# సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్

**సదాశివనగర్, జనవరి1(జనంసాక్షి):**

సదాశివనగర్ మండలంలోని వజ్జపల్లి తాండలో స్మశాన వాటిక స్థలంలో పెరిగిపోయిన ముళ్ల పొదలుఅపరిశుభ్రత, డంపింగ్యార్డు, అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలను సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డితో కలసి పరిశీలించారు.అదేవిధంగా గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను సర్పంచ్ పరిశీలించారు. వారి వెంట ఉప సర్పంచ్ రవీందర్,వెంకట్ రావు, రమేష్, ప్రేమ్ దాస్ పాల్గొన్నారు.

# ఆర్మూర్ ఎంపీఓ బదిలీ..

**ఆర్మూర్,జనవరి 1 (జనంసాక్షి):**

ఆర్మూర్ మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ ను నవీపేట్ కు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ కొన్ని రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో నవీపేట్ ఎంపీవోగా పనిచేస్తున్న రామకృష్ణను సిరికొండకు బదిలీ చేశారు.సిరికొండ ఎంపీఓ గా ఉన్న తారాచంద్ ను ఆర్మూర్ ఎంపీగా నియమించారు. ఆర్మూర్ ఎంపీఓ గా ఉన్న శ్రీనివాస్ ను నవీపేట్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



PROCEEDINGS OF THE COLLECTOR (PANCHAYAT WING), NIZAMABAD
PRESENT :- SRI. T. VINAY KRISHNA REDDY, I.A.S.

ORDER.

In the interest of administration, the following deputations of certain Mandal Panchayat Officers are effected with immediate effect.

| Sl. No. | Name of the Mandal Panchayat Officer | Place of working | Deputed to Mandal |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| 1. | K.Rama Krishna | Navipet | Sirikonda |
| 2. | H.Tarachand | Sirikonda | Armoor |
| 3. | M.Srinivas | Armoor | Navipet |

[ BY ORDER ]

for Collector (Panchayat Wing), Nizamabad

To
1. The individuals (Through Mandal Parishad Development Officers concerned)
2. Mandal Parishad Development Officers concerned.
Copy to the:
1. Sub Treasury Officers concerned.
2. Divisional Panchayat Officers, Armoor and Nizamabad.
3. CC to Addl. Collector (L.B) / Collector, Nizamabad.
Copy submitted to the Director, PR & RE, Hyderabad for kind information.

## కురుమ సంఘం అధ్యక్షులుగా కోడె శ్రీనివాస్ ఏకగ్రీవం

**ముస్తాబాద్ జనవరి 01 (జనంసాక్షి)**



నూతన కురుమ సంఘము అధ్యక్షులు గా కోడె శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు ఉపాధ్యక్షులు గా శీల కనకబీరయ్య, క్యాషియర్ గా కాంతుల ఎల్లం,సెక్రటరీ గా కంతుల రాజు, కార్యదర్శిగా శీల చిన్న ఎల్లయ్య, సహాయ కార్యదర్శి గా గంగాల రాజమల్లయ్య గార్లు ఎన్నికైన్నారు మా ఎన్నికకకు సహకరించిన సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాం..



## ఎస్టియుటిఎస్ ఉపాధ్యాయ డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించిన బోధన్ సబ్ కలెక్టర్

**బోధన్, జనవరి 1 ( జనంసాక్షి ) :**

ఎస్టియుటిఎస్ ఉపాధ్యాయ డైరీ, క్యాలెండర్ ను గురువారం బోధన్ సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియుటిఎస్ బోధన్ మండల అధ్యక్షులు నెమలి సంజీవ్ కుమార్, జనరల్ సెక్రటరీ ఎండీ సలీం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలచంద్రం, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మండల కోశాధికారి వహీద్, కార్యదర్శి ఇస్సాక్ పాషా తధితరులు పాల్గొన్నారు.




# కమాన్ పూర్ గడ్డ.. గౌడ సంఘం అడ్డా..!

## కమాన్‌పూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మాన సభలో సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్

**మంథని, (జనంసాక్షి) :**

కమాన్ పూర్ గడ్డ.. గౌడ సంఘం అడ్డా అని, తనపై 11 మంది పోటీ చేసి, గౌడును సర్పంచ్ కుర్చీలో కూర్చోని వద్దని ఎన్ని ఎవరు కుట్రలు చేసినా గౌడ కుల బాంధవుల అండతో కమాన్ పూర్ సర్పంచ్ గా గెలుపొందడం జరిగిందని కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలోని కేజియన్ ఫంక్షన్ హాల్ లో కమాన్‌పూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గౌడ ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కమాన్ పూర్ సర్పంచ్‌గా గెలుపొందిన రంగు సత్యనారాయణ గౌడ్ తో పాటు వార్డు సభ్యులైన మేడగోని సత్తమ్మ, కమ్మగోని మౌనిక, పంజా సాయిరాంలను గౌడ సంఘం నాయకులు, గౌడ సంఘం కుటుంబ సభ్యులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్రం గౌడ్, మాజీ సర్పంచ్ మేడగోని కనుకమ్మ, కమాన్‌పూర్ ఎంఈఓ ఇల్లందుల విజయ్,సీనియర్ అసిస్టెంట్ ఎరుకల వంశీ, జూనియర్ అసిస్టెంట్ మర్కా శ్రీలత (కమాన్‌పూర్ ఎంపీడీవో ఆఫీస్) అటవీ శాఖకు చెందిన పల్లె రమేష్ లను గౌడ సంఘం నాయకులు, కమాన్‌పూర్ గౌడ సంఘం కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శాలువాలతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.

## 900 ల యూరియా బస్తాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి - సీఈవో బూర్గు సంతోష్

**సుల్తానాబాద్,జనవరి 01 (జనంసాక్షి) :** సుల్తానాబాద్ ప్రాథమిక పరపతి,వ్యవసాయ సహకార సంఘానికి 900,ల యూరియా బస్తాల స్టాక్ వచ్చినట్లు రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సహకార సంఘ సీఈవో బూరుగు సంతోష్ తెలిపారు. నేడు ఉదయం 8 గంటల నుండి ఆన్లైన్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని రైతులను కోరారు.






# మల్లాపూర్ మండల కేంద్రంలో ఎర్ర రమేష్ అడ్వకేట్ అండ్ లీగల్ సర్వీసెస్ & బి.ఎల్. అసోసియేట్స్ ఘనంగా ప్రారంభం

**మల్లాపూర్ జనవరి01( జనంసాక్షి)**

మల్లాపూర్ మండల కేంద్రంలో ఎర్ర రమేష్ అడ్వకేట్ అండ్ లీగల్ సర్వీసెస్ కార్యాలయం మరియు బి.ఎల్. అసోసియేట్స్ (డిజిటల్ సర్వే ఌ వాస్తు ప్లాన్ కార్యాలయం) ను గురు వారం రోజు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా న్యాయవాది ఎర్ర రమేష్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా, నమ్మకంగా మరియు తక్కువ ఖర్చుతో న్యాయ సేవలు అందించాలనే లక్ష్యంతో మల్లాపూర్‌లో లీగల్ సర్వీస్ ఆఫీసును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే బడే బాలగంగాధర్ (బి.ఎల్. అసోసియేట్స్) ద్వారా డిజిటల్ సర్వే, లే అవుట్, వాస్తు ప్లాన్ల సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,ఎం.సి. చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య,మాజీ జెడ్పిటిసి లు ఎలాల జలపతి రెడ్డి, సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కుస్తాపూర్ సర్పంచ్ జెల్లా రాజేశ్వర్,గుండంపల్లి సర్పంచ్ దప్పుల పద్మ ? నర్సయ్య,నాయకులు ముద్దం శరత్, బండి



లింగస్వామి, మహమ్మద్ రఫీ, సరికెల మహిపాల్,చిట్టాపూర్ మాజీ సర్పంచ్ కడకుంట్ల సాయన్న,బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతిపెల్లి రాజం,ముద్దం సత్యం, పెద్దిరెడ్డి లక్ష్మణ్, బండారి రమేష్, దళిత రాజు, సిద్ద బాలరాజు, నిగ రవి, మకిలి రాకేష్, ఉయ్యాల లక్ష్మణ్, మరియు తదితర మండలంలోని వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే న్యాయవాదులుఎలాల సత్యనారాయణ, ఏలేటి రామ్ రెడ్డి, నల్ల రాజేందర్, గుగ్గిళ్ళ రాజేందర్,సిహెచ్ రాజశేఖర్, చిట్యాల నిఖిల్, గజ్జెల రాజు,తలారి రాజశేఖర్, సుంకే రాజు, శనిగారపు రాజశేఖర్ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. మరియు మీడియా సోదరులు పాల్గొన్నారు.ఈ కార్యాలయం ద్వారా మల్లాపూర్ మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు న్యాయ సేవలు, డిజిటల్ సర్వే మరియు ప్లానింగ్ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వక్తలు పేర్కొన్నారు.

# 'అరైవ్-అలైవ్' ట్రాఫిక్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ..

**○ రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే ప్రధాన లక్ష్యం.. ○ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..**



**గోదావరిఖని, జనంసాక్షి :**
రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా తీసుకున్న కీలక చర్యగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. జనవరి 1 నుంచి జనవరి 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతపై రూపొందించిన 'అరైవ్-అలైవ్' పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం,రాంగ్ సైడ్ డ్రైవింగ్,సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణా లని పేర్కొన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 'అరైవ్-అలైవ్' కార్యక్రమం ద్వారా విద్యారు లు, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, అతి వేగం,సిగ్నల్ జంపింగ్, మద్యం తాగి వాహనం నడపడం,మైనర్ డ్రైవింగ్ చేయరాదనే విషయాలను స్పష్టంగా తెలియజేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలను స్వాధీనం చేసుకోవడం,రాత్రి సమయంలో రోడ్డు ఇరువైపులా వాహనాలు నిలిపివేయకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. చలి కాలం లో దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు,ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు, జంతువులు, ట్రాఫిక్ సిగ్నల్స్ స్పష్టంగా కనిపించవని తెలిపారు. ఈ పరిస్థితుల్లో అతివేగం, ఓవర్‌టేకింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్త వహించాలని ,తప్పని సరిగా లో-బీమ్ హెడ్‌లైట్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు.వాహనాల మధ్య సురక్షిత దూరాన్ని పాటించాలని, అకస్మాత్తుగా బ్రేకులు వేయకూడదని,లేన్ మార్చడంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అకస్మాత్తుగా బ్రేకులు వేయడం వలన వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉందని హెచ్చరించారు.నిర్దిష్ట వేగంతో వాహనాలు నడపడం ద్వారా స్కిడింగ్‌ను నివారించ వచ్చని చెప్పారు.తెలంగాణ పోలీస్ శాఖ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించి,తమ ప్రయాణాన్ని సురక్షితంగా.. విజయవంతంగా ముగించాలని సీపీ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో నూతన సంవత్సర వేడుకలు..



**గోదావరిఖని, జనంసాక్షి :**
2026 నూతన సంవత్సరాన్ని ఎన్టీపీసీ-రామగుండం ప్రాజెక్ట్ ప్రాంగణంలో కేక్‌కట్ వేడుకలు నిర్వహించారు.గురువారం జరిగిన వేడుకలో జీఎంలు, హెచ్‌ఓడీల సమక్షంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్‌టీ) చందన్‌కుమార్ సమంత కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా చందన్‌కుమార్ సమంత ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీపీసీ ఉద్యోగుల సమిష్టి కృషి..సంస్థాగత శ్రేష్టతపట్ల నిబద్ధతను ప్రశంసించారు.నూతన సంవత్సరం ఎన్టీపీసీ-రామగుండంకు కొత్తశక్తి,వ ృద్ధి, నిరంతర విజయాలను తీసుకువస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ వేడుక ఐక్యత.. సానుకూలత స్ఫూర్తిని ప్రతిబింభిస్తుందన్నారు.రాబోయే సంవత్సరానికి ప్రోత్సాహకరమైన స్వరాన్ని ఏర్పరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# భూషణరావుపేట జీసస్ గుడ్ న్యూస్ చర్చిలో క్రైస్తావ సోదరులు ప్రార్థనలు

**జనవరి 1,కథలాపూర్ (జనంసాక్షి)**
నూతన సంవత్సరం 2026ను పురస్కరించుకొని కథలాపూర్ మండలము భూషణరావుపేట గ్రామంలో గల జీసస్ గుడ్ న్యూస్ చర్చిలో క్రైస్తవ సోదరులు ప్రార్థనలు నిర్వహించారు, ఇట్టి నూతన సంవత్సర వేడుకలో పాస్టర్ గసికంటి సామ్యూల్ ప్రసంగిస్తూ సంవత్సరాలు గతిస్తూనే ఉన్నాయి మానవులు చెడు మార్గాన్ని విడచి సన్మార్గంలో నడవడం ద్వారా మాత్రమే నూతనత్వం అన్నది మన జీవితంలో ఏర్పడుతుంది, అనంత సృష్టిని సృష్టించిన దేవుడు సర్వ సృష్టిలోని సూర్యచంద్రులను, భూమిని వాటివాటి కక్షలో ఉండుటకు ఆజ్ఞాపించాడు ఆ ఆజ్ఞ ద్వారానే సమయం అనే దానిని మనం లెక్కిస్తున్నాము, సంవత్సరం గతించడం మరొక సంవత్సరం రావడం అన్నది క్యాలెండర్ పై మాత్రమే ఉంటుంది దానివల్ల మానవ జీవితంలో ఎలాంటి మార్పు ఉండదు కానీ ఎప్పుడైతే నరుడు తన సృష్టి ధర్మాన్ని తాను దేవునికి లోబడి ప్రేమ శాంతి మార్గాలలో నడుస్తాడో అప్పుడు మాత్రమే నూతన సంవత్సరం ఆ మనిషి జీవితంలో వచ్చినట్టు అని చెబుతూ 2026వ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ, శాంతి,సంతోషం ఆయురారోగ్యాలతో జీవించాలని, ఆ దేవుడు సకాలంలో వర్షాలను ఇచ్చి పాడి పంటలను సమృద్ధిగా పొందేలా ఆశీర్వదించాలని ప్రవచించారు, అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజ్, కథలాపూర్ మండల్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు న్యావానంది శేఖర్, దూలూరు గ్రామ సర్పంచ్ ఎండి అజీమ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, రాజారామ్ తండ సర్పంచ్ తిరుపతి నాయకును జీసస్ గుడ్ న్యూస్ చర్చి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి అలాగే దేవుడు తమకు పరిపాలన విషయంలో ఎల్లవేళలా తోడుగా ఉంటూ ప్రజలకు కావలసిన మంచి పరిపాలన అందించుటకు సహాయపడాలని ఆ దేవుని ప్రార్థించారు, మరియు నూతన సంవత్సర క్యాలెండర్ ను బహుకరించారు, అనంతరం వారు మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఇట్టి కార్యక్రమంలో పాలు పొందడం ఆనందకరంగా ఉన్నదని ఆ దేవుని ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ శాంతి సమాధానాలతో ఉండాలని తమను ఆహ్వానించిన జీసస్ గుడ్ న్యూస్ చర్చ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, వారితోపాటు ఈ కార్యక్రమంలో అరుణ్, అశోక్, నరేష్, ప్రభుదాస్, షద్రక్, లెనిన్, స్వామి, మరియు క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పకడ్బందీగా రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ

- **అదనపు కలెక్టర్ డి.వేణు**
- **జనవరి 1 నుంచి జనవరి 31 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ**
- **రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి,జనవరి 01(జనం సాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలో రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తామని అదనపు కలెక్టర్ డి.వేణు తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ డి.వేణు రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా జనవరి నెలలో విద్యార్థులు, యువత తో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం వల్ల ప్రమాదాలను నియంత్రించవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం పై విస్తృత ప్రచారం కల్పిస్తామని ఆదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆర్.టి.ఓ కార్యాలయానికి వచ్చే ప్రజలకు రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన నిర్వహిస్తున్నామని అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే నష్టాలు ప్రచారం చేస్తున్నామని, డ్రంక్ అండ్ డ్రైవ్ చెక్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఓ రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో తప్పు ఒకరు చేస్తే..శిక్ష మరొకరికి..? డైరెక్టర్ (పా) దృష్టి సారించాలి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి శ్రీరాంపూర్ డివిజన్ పరిధిలో ఓ గని కార్మికుని తండ్రి రిటైర్డ్ ఉద్యోగి.ఏదో తప్పు చేశారని సింగరేణి విజిలెన్స్ విభాగం ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎలాంటి తప్పు చేయని కార్మికునికి బదిలీ బహుమతిగా ఇచ్చారు.తప్పు ఒకరు చేస్తే..శిక్ష మరొకరికి వేయడం విజిలెన్స్ అధికారులకు చెల్లుబాటు అయ్యిందని చెప్పడం ఎలాంటి సందేహంలేదు. తప్పు చేశారని రిటైర్డ్ ఉద్యోగిపై ఆరోపణలు మాత్రమే విజిలెన్స్ అధికారులు చేయడం జరిగింది.కానీ..ఆయన ఏ తప్పు చేశాడో ఆధారాలు లేకుండా అతని కొడుకును శ్రీరాంపూర్ డివిజన్ నుంచి కొత్తగూడెం డివిజన్‌కు బదిలీ చేయడంతో వారి కుటుంబం ఆర్థికంగా..మానసికంగా కృంగిపోతున్న విషయంపై సింగరేణి ఇంచార్జ్ సీఎండీ కృష్ణభాస్కర్, సింగరేణి డైరెక్టర్-పా గౌతమ్‌పొట్రు దృష్టి సారించి, ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నారు.ఇలా ఎంతో మంది కార్మికులను చేయని తప్పులకు బాధ్యులుగా చేస్తూ విజిలెన్స్ విభాగం వారు తప్పుడు నివేదికలు ఇవ్వడం మూలంగా ఎంతోమంది కార్మిక కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా మదనపడుతున్నారు. కొందరు విజిలెన్స్ విభాగానికి చెందినవారు అత్యుత్సహంతో కార్మికులపై ఫిర్యాదులు రావడంతో ఏకపక్షంగా ఎలాంటి ఆధారాలు లేకుండానే తప్పుడు నివేదికలు ఉన్నత స్థాయి సింగరేణి డైరెక్టర్ (పా), సీఎండీలకు ఇవ్వడం జరుగుతుందని కార్మికులు ఆరోపిస్తున్నారు. తప్పు చేయని వారి విషయంలో..న్యాయం చేయని డైరెక్టర్ (పా), సీఎండీలకు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎస్సీ, ఎస్టీ చైర్మన్ లెటర్స్ ద్వారా సిఫారసు చేసిన ఎలాంటి ఫలితాలు కనబడటం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.